
www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
గురువారం
10 ఏప్రిల్ 2025

## విలేఖరులు కావలెను

కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు
జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను.
తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు..
సమకాలీన రాజకీయాలు, సామాజిక
అంశాలపై అవగాహన ఉండి..
రాయగల వారికి 'కలంజ్యోతి'
సాదర స్వాగతం పలుకుతోంది.
సెల్ : 9494 009 003



- మోదీ దేశంలో మతాల మధ్య చిచ్చుపెడుతున్నారు
- ప్రధానిపై పోరుకు సిద్ధంగా ఉండాలి
- వచ్చే రోజుల్లో బీజేపీని ఓడించడమే ప్రధాన లక్ష్యం
- తెలంగాణలో కుల గణన చేసి చూపించాం

# తెలంగాణలో బీజేపీని అడుగుపెట్టనీయం

## అహ్మదాబాద్ సీడబ్ల్యూసీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

**కలంజ్యోతి, హైదరాబాద్ :**

తెలంగాణలో బీజేపీకి ఎలాంటి స్థానం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్రంలో బీజేపీని అడుగుపెట్టనీయబోమని ప్రతినబూనారు. వచ్చే రోజుల్లో బీజేపీని ఓడించే బాధ్యత కార్యకర్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. గుజరాత్ లోని అహ్మదాబాద్ లో జరుగుతున్న సీడబ్ల్యూసీ సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్న ప్రధాని మోదీ.. గాంధీ విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. మతాల మధ్య చిచ్చుపెడుతున్న ఆయన దేశాన్ని విభజించాలని చూస్తున్నారని

మిగతా 4లో



# ఆల్రెడీ అడుగుపెట్టాం

## సీఎం రేవంత్ కు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు కౌంటర్

- నువ్వు అడుగుపెట్టనిచ్చేది ఏందీ?
- కామారెడ్డిలో నిన్ను ఓడించాం
- నీ సొంత జిల్లాలో ఎంపీ సీటును గెలుచుకున్నాం
- నీ సిట్టింగ్ సీటు మల్కాజ్‌గిరిలో పాగా వేశాం
- నువ్వు ఇన్ ఛార్జీగా ఉన్న చేవెళ్లలోనూ గెలిచాం

4లో

## హెచ్‌సీయూ ఆందోళనలపై
# విచారణ షురూ

### కేసు విచారణకు బీఆర్ఎస్ నేతల హాజరు

కలంజ్యోతి, హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా పరిధిలోని కంచె గచ్చిబౌలి భూముల వివాదంపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లలో విచారణ మొదలైంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఉపయోగించి ఫేక్ వీడియోలు ప్రచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటూ.. గచ్చిబౌలి పోలీసుల నుంచి నోటీసులు అందుకున్న బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్, కొణతం దిలీప్ బుధవారం ఆ పోలీస్ స్టేషన్లలో విచారణకు హాజరయ్యారు. హెచ్ సీయూ భూముల విషయంలో తాము తప్పుడు పోస్టులు చేయలేదని చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన పోస్టులన్నీ వాస్తవ పరిస్థితులేనని చెప్పారు. విచారణ నేపథ్యంలో పోలీసులకు సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు.






కాంగ్రెస్ ఛాందసవాదుల వల్లే పెరిగిన భూ మాఫియా బలం
ఇలాంటి మాఫియాలను ఉపేక్షించేది లేదు

# వక్ఫ్ సవరణతో పేద ముస్లింలకు లబ్ధి

4లో

## రైజింగ్ సమ్మిట్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



## వ్యక్తిగత భద్రతకు సీసీ కెమెరాలు దోహదం

### డీఎస్పీ రఘు చందర్

**కలంజ్యోతి, జగిత్యాల :** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకమని, నేరాలను కట్టడి చేయొచ్చని డీఎస్పీ రఘుచందర్ అన్నారు. బుధవారం గొల్లపల్లి మండల కేంద్రంలోని కళ్యాణ రామయ్య ఆలయం నందు ఏర్పాటు చేసిన 8 సీసీ కెమెరాలను ఆలయ కమిటీ, గ్రామ పెద్దలతో కలిసి డీఎస్పీ రఘుచందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమన్నారు. గొల్లపల్లి మండలంలోని ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటులో ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ధర్మపురి సీఐ రాంనరసింహారెడ్డి, ఎస్ఐలు సతీష్, శ్రీధర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ భూమయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



## పోచయ్య కుటుంబానికి ఎమ్మెల్యే సత్యం పరామర్శ

**కలంజ్యోతి, మల్యాల :** మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మల్యాల పోచయ్య బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న వెంటనే స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పోచయ్య ఇంటికి వెళ్ళి ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ముత్యం శంకర్ గౌడ్, రామ్ లింగారెడ్డి, మ్యాక లక్ష్మణ్, మాజీ జెడ్పీటీసీ మారంపల్లి లక్ష్మణ్, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, దూస వెంకన్న, తాళ్ల హరినాథ్, మల్యాల మోహన్, మల్యాల గంగాధర్, లంక ఆనందం, మల్యాల మల్లయ్య, కొట్టాల మల్లయ్య, పూడూరి రాజయ్య, బాలే శ్రీనివాస్, కొండబత్తిని అనిల్ కుమార్, కనకట్ల జలంధర్, మర్రి లక్ష్మణ్, వీరబత్తిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ట్రిపుల్ ఐటీలో 41 మంది కాంట్రాక్టు ఉద్యోగుల రాజీనామా

**కలంజ్యోతి, నిర్మల్ :** ప్రభుత్వం విడుదల చేసిన జీవో 21 కి వ్యతిరేకంగా బాసర ట్రిపుల్ ఐటీలో విధులు నిర్వహిస్తున్న 41 మంది కాంట్రాక్టు ఉద్యోగులు తమ విధులకు రాజీనామా చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం తాము అదనపు విధులను చేయలేమంటూ వారు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ట్రిపుల్ ఐటీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి రణధీర్ కు తమ రాజీనామాలను సమర్పించారు.

# పోరాటస్ఫూర్తి రాంజీగోండు

### బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



**కలంజ్యోతి, నిర్మల్ :** ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామాన్ని నిర్మల్ ప్రాంతాన నడిపిన గోండు వీరుడు రాంజీగోండు అని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కొనియాడారు. రాంజీ 165వ వర్ధంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం తో పాటు, చైన్ గేట్ లో గల రాంజీగోండు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాంజీ గోండు పోరాట పటిమను గుర్తుచేసుకుంటూ వారి నాయకత్వంలో ఏకకాలంలో అటు ఆంగ్లేయులు, ఇటు స్థానిక నైజాం పాలకులతో పోరాటం సాగించిన గొప్ప వీరుడు రాంజీ గోండు అని అన్నారు. నిర్మల్ గడ్డపై పోరాడి ప్రాణత్యాగం చేసిన రాంజీ గోండు సహా వెయ్యిమంది వీరులను ప్రతీ ఒక్కరం స్మరించుకోవాలన్నారు. వారి త్యాగాలను స్ఫూర్తిని ముందు తరాలకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# విష్ణు వైపర్ కళాశాలలో ఘనంగా వార్షికోత్సవం

**కలంజ్యోతి, నర్సాపూర్ :** నర్సాపూర్ మున్సిపల్ పట్టణ సమీపంలోని విష్ణు వైపర్ ఫార్మసీ కళాశాలలో వార్షికోత్సవ అన్యువల్ డే ఫంక్షన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మెడికల్ డైరెక్టర్ మెట్రో గ్రూప్ డాక్టర్ శుభదీప్, నోహ తెరాఫెటిక్స్ ప్రవేట్ లిమిటెడ్ నారా ఉపేంద్ర చౌదరి, విష్ణు విద్యాసంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, సెక్రటరీ ఆదిత్య విస్సామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శుభదీప్ మాట్లాడుతూ విద్యార్థులు ఏదో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని చదవాలని ఎన్ని ఆటంకాలు ఎదురైన వాటిని అధిగమించి లక్ష్యాన్ని సాధించాలన్నారు. మిగతా రంగాలలో పోల్చుకుంటే ఫార్మాసీ రంగం తొందరగా అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా ఫార్మా రంగంలో తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ ముందు వరుసలో ఉందని తెలిపారు. నారా ఉపేంద్రచౌదరి మాట్లాడుతూ విద్యార్థులు ప్రయోగాలు చేస్తూ ఉండాలని వాటిపై కూడా దృష్టి సాధించి కొత్త కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్తుండాలని విద్యార్థులకు సూచించారు. విష్ణు విద్యా సంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మంచి వాతావరణంతో కూడిన తమ కళాశాలలు




ఉన్నాయని మంచి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని పేర్కొన్నారు. వార్షికోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు నృత్యాలతో అలరించారు. విష్ణు వైపర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ రమేష్ మాట్లాడుతూ పెద్దలు సూచించిన విషయాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్లాలని విద్యార్థులకు తెలుపుతూ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిధులకు కృతజ్ఞతలు తెలిపారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, ఉత్తమ విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ లక్ష్మణ్. వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# రాజ్యాంగం ఆదర్శప్రాయం

### నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు

**కలంజ్యోతి, నిర్మల్ :** భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శ ప్రాయంగా నిలుస్తుందని నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు అన్నారు. ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు లక్ష్మణచాంద మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమం లో శ్రీహరి పాల్గొన్నారు. మహాత్మా గాంధీ, బాబా సాహెబ్ అంబేద్కర్, చాచా నెహ్రూ, ఛత్రపతి శివాజీ, చాకలి ఐలమ్మ, తెలంగాణ తల్లి, అమర వీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామంలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ రక్షణ పాదయాత్ర నిర్వహించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ క్రమంలో ఆయన మాట్లా డుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగమని అలాంటి రాజ్యాంగాన్ని రక్షించు కోవడం మన అందరి హక్కు, బాధ్యత అని పేర్కొన్నారు. ప్రపంచంలో ఉన్న అతిపెద్ద ప్రజా స్వామ్య దేశం భారతదేశం అని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ నాయకులు చూస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించిందన్నారు. రూ.500కే సిలిండర్ ఇస్తున్నామని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్ ప్రారంభించిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంట్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. పైలట్ ప్రాజెక్ట్ గా వడ్యాల్ తండాలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. రానున్న రోజుల్లో వచ్చే ప్రతి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం మండల పార్టీ ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఓడ్నాల రాజేశ్వర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, వ్యవసాయ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, జిల్లా మహిళా అధ్యక్షులు దుర్గా భవాని, మాజీ జడ్పిటిసి ఓస రాజేశ్వర్, మాజీ ఎంపీపీ నరేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ బిట్లింగ్ నారాయణ, నిర్మల్ పట్టణ అధ్యక్షులు చిన్ను, మాజీ సర్పంచులు ప్రతాప్ రెడ్డి, భీమన్న, గంగాధర్, నారాయణ, సురేష్, మేకల రాజేందర్, ఎస్సీ సెల్ నాయకులు లింగన్న, గుర్రం లింగారెడ్డి, రజినీకాంత్, పడిగెల మహిపాల్, బర్కం రమేష్ ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

### కాంగ్రెస్ వీణవంక మండల అధ్యక్షుడు రఘుపాల్‌రెడ్డి

**కలంజ్యోతి, వీణవంక:** మండల పరిధిలోని కిష్టంపేట, దేశాయిపల్లి, కనపర్తి, వల్భాపూర్, నర్సింగాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వల్భాపూర్ గ్రామంలో నిర్వహించిన యాత్రలో మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలపై.. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులను మాజీ ఎంపీటీసీ జీడి దేవేందర్ సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్, సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, చిన్నాల ఐలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కామిడి శ్రీపతి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కాసాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు సదాశివరెడ్డి, చాడ రాజేందర్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, జీడి తిరుపతి, పల్లెవేన గట్టయ్య, రారాజు, నాంపల్లి కుమార్, మారముల్ల మల్లయ్య, బావు రాకేశ్, నలుబాల మధు ఇతర మండల కాంగ్రెస్ నేతలు, గ్రామ నాయకులు పాల్గొన్నారు .







# దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం

### ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** చలివేంద్రాలు బాటసారిల దాహార్తిని తీరుస్తాయని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ విగ్రహం, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వద్ద కవ్వంపల్లి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అని భావించి కేఎస్పీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని నిర్వహించడం సంతోషకరమైన విషయం అన్నారు. రోజురోజుకూ ఎండలు పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల వారిని ఎమ్మెల్యే అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయడానికి యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అయిలయ్య యాదవ్, నాయకులు మామిడి రాజు, చిట్టి ప్రదీప్, కూనబోయిన బాలరాజు, గౌడుగు నర్సయ్య, ఒగ్గు రమేష్, పౌడాల నర్సయ్య, రేగుల కార్తీక్, మామిడి రాజేల్లం, జక్కుల రాజు, ఒగ్గు మధు, శివరం, నిఖిల్, అనిల్ ,రవి తదితరులు పాల్గొన్నారు.



# మొయినాబాద్ ముజ్రా పార్టీ భగ్నం

### అదుపులో ఏడుగురు యువతులు, 14 మంది పురుషులు

**కలంజ్యోతి, హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ముజ్రా పార్టీని ఎస్ఓటీ పోలీసులు భగ్నం చేశారు. ఫామ్ హౌస్ లో అర్ధనగ్నంతో జల్సా చేస్తున్న ఏడుగురు యువతులు, 14 మంది పురుషులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి భారీగా మద్యం, హుక్కా, గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ముజ్రా పార్టీ జరుగుతుందన్న సమాచారంతో ఎస్వోటీ పోలీసులు దాడులు చేశారు.ఏతబర్ పల్లి గ్రామ శివారులోని హోలీడే ఫార్మ్ హౌస్‌లో పుట్టినరోజు వేడుకల పేరుతో ముజ్రా పార్టీ జరిపారు. పార్టీ కోసం నిర్వాహకుడు ముంబై నుంచి యువతులను ఇక్కడికి తీసుకు వచ్చినట్టు పోలీసులు గుర్తించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన యువతులు కూడా ఉన్నట్టు తెలిసింది.



# తెలంగాణలో బీజేపీని అడుగుపెట్టనీయం

మొదటిపేజీ తరువాయి

ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని, ఇప్పటికే మణిపూర్ లో మంటలు రాజేశారని మండిపడ్డారు. బ్రిటిషనర్ల కంటే బీజేపీ నేతలు చాలా ప్రమాదమని మండిపడ్డారు. గతంలో బ్రిటీష్ వాళ్లను దేశంనుంచి తరిమి కొట్టినట్లే బీజేపీని సైతం తరిమి కొట్టాలని, బ్రిటిషనర్ల కంటే బీజేపీ నేతలు చాలా ప్రమాదమన్నారు. అలాంటి వారిని తరమికొట్టాల్సిందేనని పిలుపునిచ్చారు. ఆ రోజులు కూడా దగ్గరలోనే ఉన్నాయన్నారు. దేశంలోని గాంధేయవాదులంతా ఏకమై బీజేపీ పని పట్టాలని, రానున్న రోజుల్లో బీజేపీని ఓడించే బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, గాంధీ వారసులు అహ్మదాబాద్ వేదికగా ప్రతినబూనాలన్నారు. బీజేపీ ఈ దేశానికి అత్యంత ప్రమాదకరమన్నారు. ఎంత త్వరగా తరిమిస్తే అంత మంచిదని సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మొత్తం మోదీ అంతా గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. నిజాం సర్కార్ నుంచి తెలంగాణకు విముక్తి కల్పించింది సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ అని గుర్తు చేసుకున్నారు. వల్లభాయ్ పటేల్ నడయాడిన భూమి నుంచి తాను ఒక్కటే చెబుతున్నానని, సోనియాగాంధీ నాయకత్వంలో తాము బీజేపీని తెలంగాణలో అడుగుపెట్టనివ్వమని, బీజేపీని అడ్డుకుంటామని సభా వేదికపై హామీ ఇచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన ఆరు నెలల్లోనే గాడ్సే వారసులు గాంధీజీపై తుటా పేల్చి ఆయనను హత్య చేశారని గుర్తు చేశారు. మోదీకి వ్యతిరేకంగా పోరాడేందుకు మనమంతా సిద్ధంగా ఉండాలని, తెలంగాణలో బీజేపీని అడ్డుకునేందుకు, ఓడించేందుకు తామంతా ఇక్కడి నుంచి ఆశను, ఆదేశాన్ని తీసుకొని వెళుతున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణలో కులగణన చేస్తామంటూ ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నెరవేర్చినట్లు తెలిపారు. తెలంగాణలో చేసిన కులగణను మోడల్ గా తీసుకుని దేశవ్యాప్తంగా కులగణన చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని డిమాండ్ చేశారు. దేశంలో మరెక్కడా లేనివిధంగా ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసినట్లు వివరించారు.

# వృద్ధులైన తల్లిదండ్రులకు రక్షణ కల్పించాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గంధగల్ల ప్రసాద్‌మాదిగ**



**కలంజ్యోతి, నర్సాపూర్ :** హత్నూర మండలంలో కొద్దికాలం నుంచి తల్లిదండ్రులపై కన్నాకొడుకులే కాలయముడిలగ ప్రాణాలు తీయాడా నికైనా వెనుకడంలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గంధగల్ల ప్రసాద్ మాదిగ ఆవేదన వ్యక్తంచేశారు. తల్లిదండ్రులపైనే రాక్షసత్వన్ని చూపిస్తు న్నారన్నారు. కన్నా పేగుబంధాన్ని మారిసి బుక్కెడు బువ్వ పెట్టకూడా ప్రతిరోజు మనోవేదనకు గురిజేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఆస్తిని కొడుకుల పేరున రాయాలని తల్లిదండ్రు ప్రాణాలు తీయాడానికైన వెనుకాడడం లేదన్నారు. దాడికి గురైనా వృద్ధా తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించిన వారికి భరోస లభించడం లేదన్నారు. ఇప్పటికైనా పోలీసులను స్పందించి వృద్ధులకు రక్షణ కల్పించాలని, దాడులకు పాల్పడ్డ కొడుకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జీ నల్లొల్ల మొగులయ్య మాదిగ, ఆశనోళ్ల దుర్గదాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ హామీలు అమలు చేయాలి

**బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ**

**కలంజ్యోతి, మల్యాల :** ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని మల్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపీ మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటై 16 నెలలు పూర్తయిన ఇప్పటివరకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అధికారం వచ్చాక మేనిఫెస్టోని విస్మరించారన్నారు. రైతుబంధు, రుణమాఫీ, పంటలకు బోనస్ అసంపూర్ణంగానే అమలు చేశారన్నారు. రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రాబోవు రోజుల్లో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం మల్యాల మండల కేంద్రానికి చెందిన భోగ రామకృష్ణ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పేరు మీద బీజేపీ బూత్ అధ్యక్షులకు హెల్మెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కన్వీనర్ పొన్నం సాయికుమార్ గౌడ్, మండల మాజీ అధ్యక్షుడు నేర్ల శ్రావణ్, బొట్ల ప్రసాద్, మాజీ ఎంపీటీసీలు సంఘని రవి, కొల్లూరు గంగాధర్, ముదుగంటి అనిత, రాజిరెడ్డి, కో కన్వీనర్లు నులుగోండ సురేష్, కొక్కెర మల్లేశం యాదవ్, కటకం లత, ఆవుదూర్తి రమా దేవి, కిల్లేటి రమేష్, కోన శ్రీనివాస్, రాచర్ల రామన్న, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వక్ఫ్ సవరణతో పేద ముస్లింలకు లబ్ధి

**రైజింగ్ సమ్మిట్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ**

**న్యూ ఢిల్లీ :** వక్ఫ్ సవరణ చట్టం 2025 చట్టం సామాజిక న్యాయం దిశగాపెద్ద అడుగుగా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఈ చట్టం పేద ముస్లింలకు లబ్ధి చేకూరుస్తుందన్నారు. బుధవారం రైజింగ్ సమ్మిట్ లో ప్రధాని బిల్లుపై తన అభిప్రాయాలను తెలిపారు. ఇది వక్ఫ్ పవిత్ర స్ఫూర్తిని కూడా కాపాడుతుందన్నారు. ఇంతవరకు భారత్ లో బుజ్జగింపు రాజకీయాలే నడిచాయని, కానీ తమ హయాంలో అలా జరగనీయబోమన్నారు. బుజ్జగింపు రాజకీయాల భారాన్ని ప్రజలు భరించాల్సి వచ్చిందని, కష్టనష్టాలను చవిచూడాల్సి వచ్చిందన్నారు. స్వాతంత్ర్యం విభజనపై షరతు భారతదేశంలో మాత్రమే ఎందుకు జరిగిందని ప్రశ్నించారు. విభజన అందరు ముస్లింలది కాదని, కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన ఛాందసవాదుల పని అని మండిపడ్డారు. 2013లోనూ ఈ బిల్లులో సవరణల వల్ల చాందవాదులు, భూ మాఫియాలకు వరంలా మారాయన్నారు. వారిని సంతోషపెట్టేందుకు సవరించారన్నారు. ఫలితంగా భూ మాఫియా బలం, నైతికత పెరిగాయన్నారు. తాము ఇలాంటి మాఫియాలను ఉక్కుపాదంతో అణిచివేస్తామన్నారు.

# ఆల్రెడీ అడుగుపెట్టాం

**సీఎం రేవంత్ కు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు కౌంటర్**

- నువ్వు అడుగుపెట్టనిచ్చేది ఏందీ?
- కామారెడ్డిలో నిన్ను ఓడించాం
- నీ సొంత జిల్లాలో ఎంపీ సీటును గెలుచుకున్నాం
- నీ సిట్టింగ్ సీటు మల్కాజ్‌గిరిలో పాగా వేశాం
- నువ్వు ఇన్ ఛార్జీగా ఉన్న చేవెళ్లలోనూ గెలిచాం

**కలంజ్యోతి, హైదరాబాద్ :** బీజేపీ ఇప్పటికే తెలంగాణలో అడుగుపెట్టే సిందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. కొత్తగా సీఎం రేవంత్ రెడ్డి అడుగు పెట్టనిచ్చేది ఏంటని ప్రశ్నించారు. రాబోయే ఎన్ని కల్లో రేవంత్ రెడ్డి సీటు కూడా బీజేపీదేనని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు రేవంత్ రెడ్డే చివరి ముఖ్యమంత్రి అని విమర్శించారు. అహ్మ దాబాద్‌లో సీడబ్ల్యూసీ సమావేశాల్లో ప్రసంగించిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో బీజేపీ పార్టీకి చోటులేదన్నారు.ఎట్టిపరిస్థితుల్లోనూ ఆ పార్టీని అడుగు పెట్టనీయబోమన్నారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలకు బీజే పీ ఎంపీ రఘునందన్ రావు కౌంటర్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోని ఎంపీ సీటును బీజేపీ గెలిచిందని గుర్తు చేశారు. రేవంత్ సిట్టింగ్ సీటైన మల్కాజ్ గిరి ఎంపీ స్థానంలోనూ బీజేపీ విజయం సాధిం చిందన్నారు. రేవంత్ రెడ్డి ఇన్‌చార్జ్‌గా వ్యవహరించిన చేవెళ్ళలోనూ బీజేపీ గెలిచిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఇలాకాలోనూ బీజేపీ గెలి చిందని చెప్పారు. కామారెడ్డిలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డితో పాటు మాజీ సీఎం కేసీఆర్‌ను కూడా బీజేపీయే ఓడించిందని అన్నారు. తెలంగా ణలో ఇప్పటికే పాగా వేసిన బీజేపీ విజయాన్ని ఆపడం ఎవరి తరం కాదని ఎంపీ రఘునందన్ చెప్పారు.



## ఆయన మాత్రమే నన్ను నమ్మారు

హీరోయిన్ కృతి సనన్ తెలుగు, హిందీలో పలు సినిమాల్లో నటించి మెప్పించింది. ఇక గతేడాది ఈ అమ్మడు ఏకంగా మూడు చిత్రాల్లో నటించింది. చివరిగా 'దో పత్తి' సినిమాతో ప్రేక్షకులను అలరించింది. ప్రస్తుతం కృతి సనన్ వరుస అవకాశాలు అందుకుంటూ ఫుల్ బిజీ బిజీగా మారిపోయింది. ఓ మూడు చిత్రాల్లో నటిస్తున్న ఈ భామ ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధంగా ఉంది. తాజాగా, కృతి సనన్ మరో బంపర్ ఆఫర్ అందుకున్నట్లు వెల్లడించింది. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె ఆసక్తికర కామెంట్స్ చేసింది. 'నేను మ్యాడాక్‌తో 7 సినిమాలు చేశాను. అయితే ఇప్పుడు నా 8వ ప్రాజెక్ట్ కూడా ఈ బ్యానర్‌లో చేయబోతున్నాను. అయితే దినేష్ విజయన్ నన్ను ఎంపిక చేయడం ఆనందంగా ఉన్నది. ఎవరూ నన్ను నమ్మనప్పుడు ఆయన నాపై నమ్మకంగా ఉన్నారు. ఈ క్రమంలో కొంతమంది కృతిని ఎందుకు తీసుకున్నారు అని అడిగినప్పటికీ ఆయన నాకు అవకాశం ఇవ్వడం నా అదృష్టం. నేను నటించబోతున్న కాక్‌టేల్-2 మూవీ షూటింగ్ సమ్మర్‌లో స్టార్ట్ కాబోతుంది.' అని తెలిపింది.